ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జయశంకర్ భూపాలపల్లి

ములుగు

3

మంగళవారం 6 ఫిబ్రవరి 2024

రేపు గుడిమెలిగె పండుగ

మేడారం, ఫిబ్రవరి 5: మేడారం మహాజాతరకు అంకురార్పణగా బుధవారం వనదేవతలకు గుడిమెలిగె పండుగను నిర్వహించనున్నారు. ఇందుకోసం పూజారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పూజారులు బుధవారం వేకువజామున లేచి ఇంటిల్లి పాది అటవీ ప్రాంతాలకు వెళ్లి గుట్టగడ్డిని, పుట్ట మట్టిని తీసుకొని వస్తారు. చెప్పులు లేకుండా, ఉపవాసాలు చేసి తల్లుల గర్భగుడులను శుభ్రంచేస్తారు. అనంతరం డోలి వాయిద్యాల మధ్య గుడిమెలుగు పండుగను కొనసాగిస్తారు. ఈ వేడుకలో పూజారులు వారి కుటుంబసభ్యులతో పాటు గ్రామస్థులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొననున్నారు.



వన దేవతలకు ముందస్తు మొక్కులు..

- మేడారానికి భారీగా తరలొస్తున్న భక్తులు
- సుమారు 50వేల మంది భక్తుల రాక

4

6 వేల బస్సులు

మహా జాతరకు



నిలువెత్తు బెల్లం(బంగారం)తో వనదేవతల దర్శనానికి వెళ్తున్న మంత్రులు సీతక్క, ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్

- మేడారం జాతరకు 30 లక్షల మందిని తరలించేలా ఏర్పాట్లు
- 18 నుంచి 25 వతేదీ వరకు బస్సు సర్వీసులు
- తల్లుల సన్నిధికొచ్చే మహిళలకు ఉచిత ప్రయాణం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మంత్రి సీతక్క ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో కలిసి మేడారంలో పర్యటన
- అతివల భద్రతకు వెయ్యి మంది మహిళా పోలీసులను నియమిస్తామని వెల్లడి

ములుగు/మేడారం, ఫిబ్రవరి 5 : తెలంగాణ కుంభమేళగా భావించే గిరిజన జాతరైన మేడారం తరలొచ్చే మహిళా భక్తులకు రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆర్టీసీ ఎండీ వీసీ.సజ్జనార్‌తో కలిసి మేడారం వచ్చిన ఆయన తొలుత ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లి, ఇంచర్ల ఎర్రిగట్టమ్మ దేవాలయాలను దర్శించుకున్నారు. అనంతరం మేడారం చేరుకోగా వారికి దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క, సారలమ్మ, వనదేవతల గద్దెలను దర్శించుకున్న మంత్రులు మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎత్తు బంగారం(బెల్లం) తులాభారం వేసి దేవతలకు సమర్పించారు. ఈ సందర్భంగా మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక బస్టాండు, బేస్‌క్యాంపును పరిశీలించారు. తాడ్వాయి వద్ద టికెటింగ్ పాయింట్, కామారం వద్ద ఏర్పాటుచేసిన మూడు పార్కింగ్ పాయింట్లను పరిశీలించారు. అనంతరం హరిత హోటల్‌లో అధికారులతో సమీక్షించారు.

30లక్షల మందిని జాతరకు తరలిస్తాం..

ఉచిత బస్సు ప్రయాణ పథకానికి అనూహ్య స్పందన వచ్చిందని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 14కోట్ల50లక్షల మంది ఆడబిడ్డలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరారని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఇక ఈ సారి జాతర కోసం అత్యధికంగా 6వేల బస్సులను నడిపిస్తామని, 30లక్షల మంది భక్తులను తరలించేందుకు ఆర్టీసీ తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మేడారం మహాజాతరను విజయవంతంగా జరిపించడంలో ఆర్టీసీది కీలక బాధ్యత అని, భక్తుల చేరవేత, రద్దీ నియంత్రణ, సదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. ఈనెల 21నుంచి 24వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతర జరుగుతుండగా 18వ తేదీ నుంచే ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభించి 25వతేదీ వరకు నడిపిస్తామన్నారు. మొత్తం 51ప్రాంతాల నుంచి బస్సులు మేడారం బయలుదేరుతాయని అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతీ బస్టాండు నుంచి బస్సులు మేడారం వస్తాయని, ఈసారి ప్రభుత్వం ఆర్టీసీకి రూ.2కోట్ల 25లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. జాతర సమయంలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తుండడంతో మహిళలు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చే అవకాశముందన్నారు. వీరందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ సంసిద్ధంగా ఉంటుందని వెల్లడించారు. గడిచిన వారం రోజుల్లో మేడారానికి లక్షా 10వేల మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో వస్తే ఇందులో 70వేల మంది మహిళలే ఉన్నారని తెలిపారు. జాతర సమయంలో మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్లు, టికెటింగ్ పాయింట్ల వద్ద వెయ్యిమంది మహిళా పోలీసు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. జాతర సమయంలో నార్లాపూర్ చింతల్ క్రాస్ నుంచి మేడారం గద్దెల వరకు ఉచిత సర్వీసులను నడిపిస్తా మన్నారు. క్యూలైన్‌లతోపాటు మరో 15 ఎకరాల్లో మేడారం తాత్కాలిక బస్టాండును విస్తరిస్తామని తెలిపారు. జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందికి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యకు జాతరకు ముందే పరిష్కారం లభిస్తుందన్నారు.





నిలువెత్తు బంగారం తూగుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భక్తుల సేవలో 15వేలమంది ఉద్యోగులు : ఆర్టీసీ ఎండీ సజ్జనార్



ఆర్టీసీ సంస్థలోని 15వేల మంది వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది జాతరకొచ్చే భక్తులకు సేవలందిస్తారని, తమ సంస్థ తరపున జాతరను విజయవంతంగా జరిపిస్తామని ఆ సంస్థ ఎండీ వీసీ.సజ్జనార్ తెలిపారు. మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామన్నారు. 2020 జాతర సమయంలో కొవిడ్ తీవ్రత కారణంగా 11లక్షల మంది మాత్రమే బస్సులలో వచ్చారని, 2022లో 22లక్షల మంది ప్రయాణించారని తెలిపారు. అప్పుడు 3,382బస్సులను నడిపించా మన్నారు. ఈ సారి అత్యధికంగా 6వేల బస్సులను నడిపిస్తున్నావని 16వ తేదీన మేడారంలోని బేస్ క్యాంపును ప్రారంభిస్తామని వెల్లడించారు. 40 ఎకరాల్లో మేడారంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక బస్టాండును 55ఎకరాలకు విస్తరిస్తామన్నారు.

క్యూలైన్‌లలో ఉచితంగా తాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. వినోదం కోసం భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మేడారం, పస్రా, గట్టమ్మ పాయింట్ల వద్ద ప్రత్యేక మెకానిక్ శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్రేన్లు, ట్రాక్టర్‌లను అందుబాటులో ఉంచుకుం టామన్నారు. సిబ్బంది కోసం తాత్కాలిక విశ్రాంతి గదులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో అంకిత్, ఆర్టీసీ సీవోవో రవీందర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, రఘునాథరావు, సీటీఎం జీవన ప్రసాద్, సీపీఎం ఉషాదేవి, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డి ఆర్ఎంలు, డీఎంలు పాల్గొన్నారు.

జాతీయ పండగగా గుర్తిస్తే మరింత అభివృద్ధి

జాతర పనులు చివరి దశలో ఉన్నాయి : మంత్రి సీతక్క

మేడారం జాతర పనులు చివరిదశకు చేరుకున్నాయని, జాతీయ రహదారి విస్తరణ, చిన్నచిన్న సీసీ రోడ్ల పనులు మినహా జాతర ఏర్పాట్లన్నీ పూర్తికావచ్చాయని మంత్రి సీతక్క అన్నారు. జాతరకు జాతీయ పండగ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వినతిపత్రం సమర్పించానన్నారు. జాతరకు జాతీయ పండగ హోదా వస్తే దేశవ్యాప్తంగా ప్రచారం జరిగి మేడారం ప్రాశస్త్యం అందరికీ తెలుస్తుందని, అభివృద్ధికి కేంద్ర నిధులు వస్తాయని చెప్పారు. కులమతాలు, జాతి వివక్షత లేకుండా అందరినీ కరుణించే చల్లని తల్లులు సమ్మక్క, సారలమ్మలని, తరతమ బేధం లేకుండా అందరూ ప్రకృతి దేవతలను దర్శించుకోవాలని కోరారు. రూ.105కోట్లతో భక్తులకు అన్ని సదుపా యాలు కల్పిస్తున్నామని చెప్పారు. తాగునీరు, శానిటేషన్, భద్రత, ట్రాఫిక్ ప్రధానాంశాలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమ్మక్క గద్దెపైకి వచ్చే రోజున 2014లో తెలంగాణరాష్ట్ర ఏర్పాటు బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిందని గుర్తు చేశారు. మహాజాతర జరిగే తేదీలపై సందేహంతో ఇప్పుడే జాతర జరుగుతోందని భావించి పక్కరాష్ట్రాలకు చెందిన భక్తులు తరలివస్తున్నారని సీతక్క తెలిపారు. జాతర తేదీలపై విస్తృత ప్రచారం కల్పించాల్సి ఉందన్నారు. జాతర సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ సజ్జనార్‌లకు సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.



'లహరి' స్లీపర్ బస్సులను ప్రారంభించిన మంత్రులు

హనుమకొండ- వైజాగ్ రూట్లో అందుబాటులోకి



లహరి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

ములుగు, ఫిబ్రవరి 5: ఆర్టీసీ సంస్థ నూతనంగా కొనుగోలు చేసిన నాలుగు 'లహరి' నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులను రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. మేడారంలోని తాత్కాలిక బస్టాండు వద్ద వీటికి జెండా ఊపారు. డ్రైవర్లను మంత్రి పొన్నం అభినందించారు. వరంగల్-2 డిపో పరిధిలో హనుమకొండ- విశాఖపట్నం రూట్‌లో ఈ బస్సులు నడిపించనున్నారు. ప్రతీరోజు సాయంత్రం 3 గంటలు, 5 గంటలకు బస్సులు బయలుదేరుతాయని డిపో మేనేజర్ జి.సురేష్ తెలిపారు. 48సీట్ల సామర్థ్యం కలిగిన ఈ బస్సులలో 33 సీటింగ్ సీట్లు, 15స్లీపర్ బెర్తులు ఉంటాయని తెలిపారు. సీసీ కెమెరా, టైమర్ సదుపాయం కల్పించామని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని, బస్టాండులోని కౌంటర్‌లో కూడా టికెట్ తీసుకునే వీలుందన్నారు. ఈ బస్సులు ములుగు, ఏటూరునాగారం, మంగపేట, మణుగూరు మీదుగా విశాఖపట్నం వెళ్తాయని వివరిం చారు. ఈ అధునాతన బస్సులలో 556కిలోమీటర్ల దూరం ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఖచ్చితమైన సమయానికి గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుందన్నారు.

సంస్థ స్థితిగతులు కార్మికులకు తెలపాలి

- జీఎం శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జీఎం శ్రీనివాసరావు

కాకతీయఖని, ఫిబ్రవరి 5: సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కార్మికులకు బొగ్గు ఉత్పత్తి, వ్యయం, మిషనరీల పనితీరు, సంస్థ యొక్క భవిష్యత్ ప్రణాళికలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఏరియాలోని కేటీకే-1వ గని ఆవరణలో మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం కార్మికులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు గని భవిష్యత్, యంత్రా పనితీరు, తదితర అంశాలను ఎప్పటికప్పుడు ఉద్యోగులకు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కవీంద్ర, రామకృష్ణారెడ్డి, తుకారాం, రాజశేఖర్, సురేఖ, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జాతర పరిసరాల్లో ఆక్టోపస్ తనిఖీలు

మేడారం, ఫిబ్రవరి 5 : మేడారం జాతర పరిసరాల్లో ఆక్టోపస్(టెర్రరిస్ట్) నిరోధక, నిఘా పోలీస్ విభాగం సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్టోపస్ ఏస్పీ చెబ్రోలు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే పెద్దదైన మేడారం మహా జాతరకు టెర్రరిస్టుల ప్రమాదం ఉందనే సర్వేలు సోమవారం నిర్వహించామని తెలిపారు. మేడారం మహా జాతరలకు కోటిన్నరకు పైగా భక్తులు తరలివస్తారని అధికారుల అంచనాలతో సర్వేలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

అభివృద్ధి కోసం నిర్విరామ కృషి

- ప్రజల కోసం రోజుకు 20గంటలు పనిచేస్తున్నాం
- కోటి మందికిపైగా మహిళలకు ఉచిత ప్రయాణం
- రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- మహదేవపూర్‌లో పర్యటన

మహదేవపూర్, ఫిబ్రవరి 5 : రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మహదేవపూర్‌లో పర్యటించిన ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించి.. అనంతరం సభలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు తన సహచర మంత్రులంతా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు తమకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపిన ఆయన, కష్టాలు తీర్చేందుకు 40 రోజులుగా ప్రతీ రోజూ 20 గంటలు పనిచేస్తున్నామన్నారు. ఇక డిసెంబరు 9 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, దీనిద్వారా ఇప్పటి వరకు కోటి మందికి పైగా మహిళలు ప్రయాణించారని, మహాలక్ష్మి పథకం ద్వారా 14 కోట్ల జీరో టికెట్లు జారీ అయ్యాయని వివరించారు.

మారుమూల ప్రాంతంలో ప్రొఫెషనల్ కాలేజీ

తాను గతంలో మంత్రిగా ఉన్న సమయంలో మహదేవపూర్‌లో డిగ్రీ కళాశాల, కాటారంలో ఐటీఐ కాలేజీలను, మంథని జేఎన్‌టీయూ కళాశాలను ఏర్పాటు చేశామని వివరించారు. మళ్లీ ప్రస్తుతం కాటారం లేదా మహదేవపూర్‌లలో ఓ ప్రొఫెషనల్ కాలేజిని ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువకులకు విద్యను అందేలా చూస్తామని వివరించారు. మంథని

మిగతా 6వ పేజీలో...



సీడీపీవో మీటింగ్ హాల్‌కు శంఖుస్థాపన చేస్తున్న మంత్రి

ప్రజావాణి వినతులపై సత్వరమే స్పందించాలి

- కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ప్రజావాణి వినతులపై సత్వరమే స్పందించాలని కలెక్టర్ భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి వినతులకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారులకు తమ సమస్య పరిష్కరంకు సంబంధించిన కచ్చితమైన సమాచారం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరిం చాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 42 దరఖాస్తులు వచ్చాయి. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులలు పాల్గొన్నారు.

వినతులివే...

తాడిచెర్ల ఓసీ నిర్వాహకులు తమ ఇంటి స్థలాలను కేటాయించకుండా తమ ఇళ్లను కూల్చి వేస్తున్నారని తాడిచెర్ల ఓసీ కాపురం గ్రామస్థులు ప్రజావాణిలో కలెక్టర్ భవేష్ మిశ్రాకు వినతిపత్రం అందించారు. మావోలు అన్యాయంగా తన కుమారుణ్ణి చంపేస్తే పరిహారం చెల్లించడంలో అధికారులు పట్టించుకోవడంలేదని భూపాలపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ కలెక్టర్‌కు ఫిర్యాదుచేసింది. 20 సంవత్సరాల క్రితం తన కొడుకు పోషంను ఇన్‌ఫార్మర్ అనే కారణంతో మావోయిస్టులు ఎన్‌కౌంటర్ చేశారని ప్రభుత్వం తరపున అందాల్సిన పరిహారంను అందించాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజావాణిలో కలెక్టర్ భవేష్ మిశ్రాను డబుల్ బెడ్‌రూం బాధితులు విమర్శించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేష్ మిశ్రాను భాస్కర్ గడ్డ 418 ఇండ్ల డబుల్‌బెడ్ రూం మంజూరు జాబితా నుంచి తొలగించిన 70 మంది లబ్ధిదారులు వినతిపత్రం అందించారు.



ప్రజావాణిలో వృద్ధుడి సమస్య వింటున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీవో అంకిత్



ఐటీడీఏలో జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల వద్ద నుంచి వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో అంకిత్

ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 5: గిరిజనులు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి వారికి మెరుగైన సేవలందించాలని ఐటీడీఏ అంకిత్‌అన్నారు. మండలకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో పీవో గిరిజనుల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. గిరిజన దర్బార్‌లో మొత్తం 13 మంది గిరిజనులు తమ సమస్యలను పీవో దృష్టికి తీసుకెళ్లారు. ఏటూరునాగారం నుంచి తుపాకులగూడెం వరకు ఉన్న ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని తుడుందెబ్బ కో కన్వీనర్ పోడెం రత్నం పీవోకు వినతి పత్రం అందించారు. మేడారం జాతరలో గతంలో ఉన్న బెల్లం, కొబ్బరి దుకాణాలను కంటే మరొక నాల్గింటిని పెంచాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ పీవోను కోరారు. జీవనోపాధి కోసం ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని మంగపేట మండలం మల్లూరు గ్రామానికి శరణ్యకుమారి పీవోను వేడుకున్నారు. గిరి వికాస పథకం ద్వారా పొలంలో బోరు, మోటారు, విద్యుత్‌సౌకర్యం కల్పించాలని తాడ్వాయి మండలం కాల్వపల్లికి చెందిన చీడం రామయ్య పీవోకు వినతి పత్రం సమర్పించారు. ఉపాధి అవకాశం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పించాలని ములుగు మండలం రాయనిగూడెంనకు చెందిన ఈసం సాగరిక పీవోకు విన్నవించారు. గూడూరు మండలం సీతానగరంలోని సర్వేనం 1/ఇ/5 నందు గల 20 గుంటల భూమి అన్యాక్రాంతమయ్యిందని, భూమిని ఆక్రమించుకున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన దేవ్‌సింగ్‌కు పీవోను కోరారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని మంగపేట మండలానికి చెందిన పెద్ది సతీష్‌కు పీవోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

నేడు మేడిగడ్డకు కర్నాటక ఎమ్మెల్యేలు

స్పీకర్ సహా 11 మంది బృందం రాక

మహదేవపూర్ రూరల్, ఫిబ్రవరి 5 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించేందుకు కర్నాటక అసెంబ్లీ స్పీకర్ సహా 11మంది ఎమ్మెల్యేల బృందం మంగళవారం రానున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని ఎండగడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీతో పాటు కన్నెపల్లి పంప్‌హౌస్, మహదేవపూర్ ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయాల్లోనూ ఇప్పటికే రెండు విడతలుగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ తని ఖీల నివేదిక ఇంకా ప్రభుత్వానికి అందించకముందే కర్నాటక స్పీకర్, ఎమ్మెల్యేలు మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రానుండడం చర్చనీయాంశంగా మారింది.

మొగుళ్లపల్లిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్‌లు


కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 5: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మండలంలో బీఆర్ఎస్‌పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణరావును నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానిస్తున్న నాయకులు

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | తారకరామ 70ఎంఎం - కాచిగూడ
ఇంద్రానాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | SV సినీప్లెక్స్ 70ఎంఎం - పటాన్‌చెరు
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | BR హైటెక్ 70 - మాదాపూర్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీ సాయి 70 ఎంఎం - కాప్రా | వెంకటేశ్వర 70 - తూప్రాన్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | శివరంజని 70 - ఇస్నాపూర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటలక్ష్మి 70 - కీసర
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
విజయంతి 70 ఎ/సి - నాచారం | సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | మహేశ్వరి 70 ఎంఎం - మహేశ్వరం | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP



వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



జంపన్నవాగులోని పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు



మేడారం పరిసరాల్లో విడిది ఏర్పాటు చేసుకుంటున్న భక్తులు

తల్లులకు ముందస్తు మొక్కులు..

మేడారానికి భారీగా తరలొస్తున్న భక్తులు

మేడారం, ఫిబ్రవరి 5 : వనదేవతలకు భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెలంగాణ కుంభమేళగా భావించే సమ్మక్కసారలమ్మ జాతరకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని పలుజిల్లాల నుంచి భారీగా జనం తరలొస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం సుమారు 50వేల మంది భక్తులు వనదేవతల గద్దెలను సందర్శించారు. జంపన్నవాగులో పుణ్యస్నాలు ఆచరించి తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలో పూలు, పండ్లు, పసుపు కుంకుమ, కొబ్బరికాయలు, నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు. యాట మొక్కులతో తల్లుల గద్దెలు దద్దరిల్లేలా సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలికారు. ఇక రోజురోజుకు అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

రేపు, ఎల్లుండి రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు

హనుమకొండ స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 : తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధ, గురువారాల్లో హనుమకొండ జేఎన్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు హఫీజ్‌ఖాన్, కరీంలు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-15, 20 బాల బాలకల విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 11 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు ఈ నెల 7న ఉదయం 8 గంటలకు జేఎన్ ఇండోర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని వారు సూచించారు. వివరాలకు సెల్ 81066 23230 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.


క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

సుబేదారి, ఫిబ్రవరి 5: క్రీడలు విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్‌రావు అన్నారు. ఎల్బీ కళాశాల వార్షిక క్రీడా దినోత్సవం, కళాశాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను పురస్కరించుకుని సోమవారం కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్ ఆడి ఈ క్రీడలను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ డిపార్ట్‌మెంట్లలో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ రిజర్వేషన్స్ కల్పించిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుతూనే క్రీడల్లోనే రాణించాలన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. ప్రభాకర్ మాట్లాడుతూ క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో, చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ బాస్కెట్‌బాల్ తదితర క్రీడలను బాలురకు, బాలికలకు వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, గేమ్స్ కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, బి. శృతి, బి. రజిని పాల్గొన్నారు.

'అవకాశమిస్తే ఎమ్మెల్సీగా బరిలో ఉంటా'

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 5 : బీఆర్ఎస్ అధిష్ఠానం అవకాశం ఇస్తే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తానని, న్యాయవాదులు ఓటు నమోదు చేసుకోవాల నివికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.వాసుదేవరెడ్డి కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదులో భాగంగా సోమవారం వాసుదేవ రెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 7.45,9.00
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45am | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am
శ్రీరాములు 70 - మూసాపేట్ 7.45am
మహాలక్ష్మి 70 - కొత్తపేట 8.20am
భుజంగ 70 - జీడిమెట్ల 7.30am
NATTIS ENTERTAINMENTS RELEASE

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల
సూపర్ స్టార్ రజనీకాంత్ గారు నటించిన



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్ | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్



SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రానాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



ఇంద్రానాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | స్వప్న 70 - కాటెదాన్ 11.15am

ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి



రెండో రోజూ బిహార్ ఎమ్మెల్యేల క్యాంపు


ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని కాగజ్‌గట్ సిరి నేచర్స్ వ్యాలీ రిసార్టులో.. బిహార్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంపు రెండురోజూ కొనసాగింది. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను చూసుకుంటున్నారు. రిసార్టు పరిసరాలకు ఇతరులెవరూ రాకుంట కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 12న బిహార్ అసెంబ్లీలో అక్కడి సీఎం నితీశ్ విశ్వాసపరీక్ష ఎదుర్కోనున్న నేపథ్యంలో 11వ తేదీ వరకు ఈ క్యాంపు కొనసాగనున్నట్లు తెలిసింది.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 6.00,900 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 2.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.55pm | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.35pm
టివోలి - సికింద్రాబాద్ 2.00pm | లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00pm | తాళ్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.15,6.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35pm | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 10.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45,7.35 | ఎం.పి మాల్ - కాచిగూడ 4.50pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.10pm | వెక్టెష్ సత్య - కవాడిగూడ 1.20pm | ఏషియన్ రాధిక - కాప్రా 7.35pm
గలేరియా - పంజాగుట్ట 1.10pm | ఇనోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.40pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.35pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.15pm | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.45pm
పివిఆర్ - ముసారాంబాగ్ 1.25pm | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.05pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30pm
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm | మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm | మూవీటైమ్ - అమీర్‌పేట 6.30pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.35pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 7.35pm | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.15pm
ఎస్ఐ నోవం - మల్లాపూర్ 7.50pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.15pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,3.30,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm

BLOCKBUSTER విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎసి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
శ్రీలక్ష్మీ ఖైరతాబాద్ - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | ఆరాధన ఎసి - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ కళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి ఎసి - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00pm | వెక్టెష్ సత్య - కవాడిగూడ 4.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,7.30 | ఇనోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20pm | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.20pm
గలేరియా - పంజాగుట్ట 10.50pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.05,7.20
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.40pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 7.35pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
పివిఆర్ - ముసారాంబాగ్ 4.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 7.45pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 9.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.20pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.40pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15pm

విజయవంతమైన 4వ వారం



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
విమల్ 70ఎంఎం - బాలానగర్ | ముక్తఎ౭లక్ష్మి 70 - శంషాబాద్
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ
కుమార్ 70ఎంఎం - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70 - నాచారం
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | సూపర్ 70 - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీకృష్ణ 70 - హోలియాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | శివరంజని 70 - ఇస్నాపూర్
తాళ్కూరి 70 - ఇసిఐఎల్ | ముఖుంద్ 70 - మేడ్చల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మదీనగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | వెక్టెష్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఇనోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షో - చింతల్
ఎస్ఐ నోవం - మల్లాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్

బాల్క సుమన్‌పై కేసు నమోదు

- సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పోలీస్‌స్టేషన్లలో కాంగ్రెస్ ఫిర్యాదులు
- ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు: వివేక్
- స్థాయి మరిచి మాట్లాడుతున్నడు: సంపత్
- తన్ని తరిమే పరిస్థితి తెచ్చుకోవద్దు: అద్దంకి
- గుండు కొట్టి ఊరేగిస్తాం: దయాకర్ గౌడ్

దిల్‌సుఖ్‌నగర్/మంచిర్యాల/దండేపల్లి/హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదైంది. బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నాయకుడు పూదరి తిరుపతి నేతృత్వంలో సోమవారం రాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన పోలీసులు.. బాల్క సుమన్‌పై 294-బి, 504, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు.. హైదరాబాద్‌లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లోనూ రెడ్డి సంఘం కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి ఆయనపై ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిని కించపరిచే విధంగా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, బాల్క సుమన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. సుమన్ సంస్కారం లేకుండా మాట్లాడారని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ధ్వజమెత్తారు. కేటీఆర్.. తన వెంట తిరిగే కుక్కను సీఎంపై ఉసిగొల్పాడని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఇప్పటికే మడతపెట్టారన్నారు. ఓటమి మంచికేనంటూ కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఆయనకు జీవితకాలం మంచే జరగాలని ఆ దేవుడుని కోరుకుంటున్నానన్నారు. బీఆర్ఎస్ నేతలు ఓటమి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని, తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకుంటున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. ఇలాంటి చిల్లరగాళ్ల మాటలను పట్టించుకోవద్దని ప్రజలకు సూచించారు. కేటీఆర్ అండ్ టీమ్.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని.. రేవంత్‌రెడ్డిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే గుండు కొట్టించి గాడిదపై ఊరేగిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ హెచ్చరించారు. అమాయక విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న నీచుడు బాల్క సుమన్ అంటూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారుగొండ వెంకటేష్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతా చారి, వేణుగోపాల్‌రెడ్డి చావుకు ఆయనే కారణమన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాశ్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్‌కు బాల్క సుమన్ చెప్పు చూపిస్తే.. తెలంగాణ ప్రజలు ఆయన్ను బట్టలూడదీసి కొడతారన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సూచించారు. దిగజారి మాట్లాడటం సరైందికాదని హితవు పలికారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో బాల్క సుమన్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి, దహనం చేశారు. అలాగే, చెన్నూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు.

రేవంత్ జూటా సీఎం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో రాష్ట్ర అధికారులే చెప్పారు. అదే విషయాన్ని ఈఎన్‌సీ ప్రకటించారు. నెల రోజుల్లో ప్రాజెక్టులను అప్పగించాలని, సీఆర్పీఎఫ్ అనుమతితోనే ప్రాజెక్టుల వద్దకు ఇంజినీర్లు వెళ్లాలని, నిర్వహణ బాధ్యత రెండు రాష్ట్రాలదని పేర్కొంటూ ఆ తర్వాత కేంద్రం వెల్లడించిన మినిట్స్‌లోనూ ఉంది. దీనిపై 19న నేను ప్రెస్‌మీట్ పెట్టి ప్రశ్నించే వరకూ మంత్రులకు సోయి లేదు. ప్రాజెక్టులను అప్పగిస్తే రాష్ట్రానికి నష్టం కలుగుతుందని.. అప్పుడు గుర్తించారు. పదేళ్లలో కేఆర్ఎంబీకి తాము ఏ ప్రాజెక్టునూ అప్పగించలేదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లోనే ప్రాజెక్టులను ఢిల్లీ చేతిలో పెట్టి అడుక్కు తినే పని చేశారు"అని విమర్శించారు. ఇదంతా నిజం కాకుంటే ఉద్యోగులు, వారి జీతాల చెల్లింపు వరకు చర్చ ఎందుకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీకి చెందిన 16, 17వ సమావేశాల్లో తెలంగాణ ఒప్పుకోలేదని మినిట్స్ కాపీలోనే ఉందంటూ.. అందులోని అంశాలను చదివి వినిపించారు. ఆ సమావేశానికి హాజరు కాని అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా ఎలా సంతకాలు చేస్తారని ప్రశ్నించారు. తప్పును ఒప్పుకోకుండా.. గత ప్రభుత్వమే ఒప్పుకొందంటూ అబద్ధాలు చెబుతున్నారని.. ఇంతకన్నా జూటా సీఎం ఎవరైనా ఉంటారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు స్క్రిప్ట్ రాసిస్తున్న వారు అబద్ధాలనే రాసిస్తున్నారని, ఆయన్ను తప్పుదోవ పట్టించకుండా సరైన సమాచారం ఇస్తే బాగుటుందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని కోరారు. రేవంత్ అబద్ధాలకు తాను ఇస్తున్న వివరణ శాంపిల్ మాత్రమేనని, అసెంబ్లీ వేదికగా ప్రజలకు వాస్తవాలు చెబుతామని, పూర్తి సినిమా ముందుందన్నారు. కాంగ్రెస్ నేతలు కూడా ప్రిపేర్ అయి రావాలని, గతంలో మాదిరిగా అడ్డంగా దొరికిపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు.



రాయలసీమ లిఫ్ట్‌ను వ్యతిరేకించాం

పోతిరెడ్డిపాడు విషయంలో పదవులకు ఆశపడి పెదవులు మూసుకున్నారంటూ రేవంత్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని హరీశ్ స్పష్టం చేశారు. 2005 జూలై 4న తాము మంత్రి పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ సర్కారు నుంచి బయటకు వచ్చామని, అదే ఏడాది సెప్టెంబర్ 13న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడుపై జీవో తెచ్చిందన్నారు. పదవుల కోసం పార్టీలు మారిన చరిత్ర రేవంత్‌దని, ఉల్టా చోర్ కొత్వాల్ కే డాంటే లాగా తమపై నిందలు వేయడం తగదన్నారు. రాయలసీమ లిఫ్ట్‌ను కేసీఆర్ వ్యతిరేకించారని, రెండో అపెక్స్ కమిటీ మీటింగ్‌లోనూ ఈ అంశాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. ప్రాజెక్టులు ఇచ్చింది ఎవరు.. ఎవర్ని చెప్పులతో కొట్టాలో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలే విభజన చట్టం రూపొందించారని, బిల్లులోని అంశాల గురించి తెలుసుకోకుండా వితండవాదం చేయడం తగదన్నారు. మితిమీరిన అహంకారం, అబద్ధాలు, సంస్కారం లేని భాష, వికారమైన ధోరణి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో కనిపించాయని హరీశ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ పట్ల నీచమైన భాషలో దూషణలకు పాల్పడ్డారన్నారు. ఆయన ధోరణి చూసి ఒక సీఎం ఇలా మాట్లాడతారా? అని తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. కాగా, ఉమ్మడి రాష్ట్రంలోనే నీళ్లు బాగుండేవని, తెలంగాణ వచ్చాక అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు అమరుల త్యాగాలను తప్పుపట్టేలా ఉన్నాయని హరీశ్ ఆరోపించారు. నాడు కాంగ్రెస్ పాలనలో జరిగిన అన్యాయాలను తమ ప్రభుత్వం సరి చేసిందని పేర్కొన్నారు.

చెత్త సీఎంను చెప్పుతో కొడతా

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- చెప్పు చూపిస్తూ పరుష పదజాలంతో దూషణ
- మాకూ ముతక కూతలు వస్తాయి: జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)



రండ పనులు చేసింది మీరు.. అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఘాటుగా స్పందించారు. రేవంత్‌ను ఉద్దేశించి ప్రచురించలేని భాషలో దుర్భాషలాడారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పరుష పదజాలంతో దూషించారు. చెత్త సీఎం రేవంత్‌ను చెప్పుతో కొడతానంటూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చెప్పు చూపిస్తూ తీవ్ర పదజాలంతో దుర్భాషలాడారు. మంచిర్యాల, పెద్దపల్లిలో ఆయన మాట్లాడారు. "కాలం కలిసొచ్చి అందలమెక్కావ్.. నీ అదృష్టమో, తెలంగాణ ప్రజల దురదృష్టమో ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నవ్. గతంలో చిల్లర మాటలు మాట్లాడిన నువ్వు.. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయిలో పద్ధతిగా మాట్లాడాలె. పదేళ్ల పాటు తెలంగాణను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌ను తిడితే ఊరుకోం.. చెప్పుదీసి కొడుతా.. ఖబడ్దార్" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో పది మంది ముఖ్యమంత్రులు ఉన్నారని, ఎప్పుడు ఎవడు కుర్చీ లాగుతాడో, ఎవరు అంగీ లాగు లాగుతాడో తెలియని పరిస్థితి ఉందన్నారు. అదానీని రాహుల్ గాంధీ విమర్శిస్తే, రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లి రూ.12 వేల కోట్ల పెట్టుబడులకు ఎలా అంగీకరించారని ప్రశ్నించారు. ఇప్పటిదాకా రైతు బంధు డబ్బులు వేయని ప్రభుత్వం.. కాంట్రాక్టర్లకు బిల్లులు మాత్రం చెల్లించిందని మండిపడ్డారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సైతం పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించారన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాల గూడలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేయలేని రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌పై నెపం వేసి తప్పించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకులను ప్రజలే వెంటబడి చెప్పులతో కొడతారన్నారు. నిండా మూడు ఫీట్లు లేని సీఎం.. ఎమ్మెల్యే కంటే హీనంగా మాట్లాడుతున్నారన్నారు. తిట్టదలుచుకుంటే.. తమకూ మరిన్ని ముతక కూతలు వస్తాయని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టుపైకి ఏపీ పోలీసులు దండెత్తి వచ్చారని, కోడ్ అమలులో ఉండడంతో అప్పటి సీఎం కేసీఆర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వలేకపోయారని తెలిపారు. యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సీఎం అనే విషయాన్ని మరిచిపోయారని, ఇంకా టీపీసీసీ అధ్యక్షుడిలాగే వ్యవహరిస్తున్నానరని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. "ప్రభుత్వ అసమర్థతను, చేతగానితనాన్ని ప్రశ్నిస్తే వంద గజాల లోతున బీఆర్ఎస్‌ను బొంద పెడతావా? బీఆర్ఎస్‌ను బొంద పెట్టేటోళ్లు.. ఇకపైనా పుట్టబోరు. కేసీఆర్‌నే అసభ్య పదజాలంతో దూషిస్తావా.. బుద్ధి ఉందా నీకు" అని నిలదీశారు. రేవంత్ మాట తీరు ఇలాగే ఉంటే తెలంగాణ ప్రజలు ఆయనకు ఘోరీ కట్టడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పందం చేసుకున్నారని, వచ్చే ఐదేళ్లలో తెలంగాణను ఏపీలో కలిపినా కలిపేస్తారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. పెద్దపల్లిలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకోలేదని స్పష్టం చేశారు.



నేడు తెలంగాణభవన్‌కు మాజీ సీఎం కేసీఆర్

- కృష్ణానది పరివాహక జిల్లాల నేతలతో సమావేశం
- కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించడంపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీ కార్యాలయానికి వచ్చిన బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు.. ఫలితాల వెల్లడి తర్వాత తొలిసారి మంగళవారం రానున్నారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కాలు జారడంతో ఆయనకు తుంటి శస్త్రచికిత్స చేసిన విషయం విదితమే. దాన్నుంచి కోలుకున్న కేసీఆర్.. ఈ నెల 2న గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదేరోజు నందినగర్‌లోని తన నివాసంలో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. ఈ సందర్భంగా కృష్ణానది పరివాహక జిల్లాలకు చెందిన వారితోపాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతారు. నాగార్జున సాగర్, శ్రీశైలం సహా కృష్ణానది మీద ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడాన్ని ఖండిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ఏం చేయాలన్న దానిపై ఆయన చర్చిస్తారు. అంతేకాకుండా కేఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకువెళ్లడాన్ని నిరసిస్తూ.. త్వరలోనే నల్గొండలో చేపట్టనున్న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు, ఇతర కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

నేడు మేడిగడ్డను సందర్శించనున్న కర్ణాటక ఎమ్మెల్యేలు!

మహదేవపూర్ రూరల్, ఫిబ్రవరి 5 : కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌తో పాటు 11మంది ఎమ్మెల్యేల బృందం నేడు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం అందింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీతో పాటు కన్నెపల్లి పంప్‌హౌస్, మహదేవపూర్ ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయాల్లోనూ ఇప్పటికే రెండు విడతలుగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ తనిఖీలు నిర్వహించింది. కాగా, విజిలెన్స్ ఇంకా ప్రభుత్వానికి నివేదిక అందించకముందే కర్ణాటక స్పీకర్, ఎమ్మెల్యేలు మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రానుండడం చర్చనీయాంశంగా మారింది.

కేసీఆర్, జగన్ కుట్రతోనే సాగర్ ఆక్రమణ

పోలింగ్‌ను ప్రభావితం చేసే కుట్ర దాగుంది..కృష్ణా ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగించే ప్రసక్తేలేదు: ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయాలన్న కేసీఆర్-జగన్ కుట్రలో భాగంగానే.. తెలంగాణలో పోలింగ్ రోజున నాగార్జున సాగర్ డ్యామ్‌ను ఏపీ పోలీసులు ఆక్రమించారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జగన్, కేసీఆర్ మాట్లాడుకున్నాకే.. ఎన్నికల్లో కేసీఆర్‌కు రాజకీయ ప్రయోజనం కల్పించడానికే గత ఏడాది నవంబరు 29న సాగర్ ఆక్రమణ జరిగిందని ఆయన ఆక్షేపించారు. సచివాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడిన మంత్రి.. కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించబోమని, అలాంటి ఆలోచనే లేదని తేల్చిచెప్పారు. హరీశ్‌రావులాగా పెట్రోల్ పోసుకొని నాటకాలాడి.. ఇంకొకరి ఆత్మహత్యకు తామెప్పుడూ కారణం కాలేదని స్పష్టంచేశారు. "మీరు ఉద్యమ సమయంలోనే బ్లాక్‌మెయిలర్లు. ఆ లెక్కలు బయటపెట్టాలా?" అని హరీశ్‌రావును ఉద్దేశించి మంత్రి నిప్పులు చెరిగారు. తెలంగాణ రావడానికి నాడు కేంద్ర హోం మంత్రిగా చిదంబరం నిర్వహించిన అఖిలపక్ష సమావేశమే కారణమని, ఆ భేటీ అనంతరం కేంద్రాన్ని ఒప్పించి, తెలంగాణ ఏర్పాటుకు చిదంబరం చేసిన ప్రయత్నాలు కీలకమని గుర్తుచేశారు. "ఈ విషయం నీకు (హరీశ్‌రావు) తెలియకుంటే.. నీ మామను అడుగు" అని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణ ఏర్పడ్డాక, టీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని మంత్రి ధ్వజమెత్తారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను అప్పగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరాలూ లేవని 16వ కృష్ణాబోర్డు సమావేశంలో చెప్పింది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలన్నీ టీఆర్ఎస్ ఒప్పందం చేసుకుందని, రైతాంగానికి, ప్రజలకు అన్యాయం చేసిందే టీఆర్ఎస్ అని మంత్రి దుయ్యబట్టారు. ఉమ్మడి ఏపీకి బచావత్ ట్రైబ్యునల్ 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించగా.. అందులో ఏపీకి 66 శాతం(512 టీఎంసీలు), తెలంగాణకు 34 శాతం(299 టీఎంసీలు) కేటాయింపుపై 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వమే ఒప్పందం చేసుకుందని, ఆ అన్యాయం పదేపదే కొనసాగిందని మండిపడ్డారు. 2023-24 బడ్జెట్ డిమాండ్ బుక్‌లో తెలంగాణ పాలసీ ప్రకటనలో భాగంగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌ను కృష్ణాబోర్డుకు, పెద్దవాగు ప్రాజెక్టును గోదావరి బోర్డుకు అప్పగించడానికి నిర్ణయం తీసుకున్నట్లు శాసనసభలో ప్రకటించిందని గుర్తుచేశారు. అంతేకాక.. ఆయా ప్రాజెక్టుల నిర్వహణ కోసం సీడ్ మనీ కింద బోర్డులకు చెరో రూ.200 కోట్లను ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించిందని.. ఇప్పుడు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆక్షేపించారు. తాము మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసి 56 రోజులైందని.. ఈ 56 రోజుల్లో ప్రాజెక్టుల అప్పగింతపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.



ఏకాంత చర్చల ఫలితమే..

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు జగన్‌తో జరిపిన ఏకాంత చర్చల తర్వాతే.. శ్రీశైలం నుంచి రోజూ 8 టీఎంసీల తరలింపుపై రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవో విడుదలయిందని ఉత్తమ్ గుర్తుచేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా.. రాయలసీమ టెండర్లు ఖరారయ్యాకే కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే.. పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ కృష్ణా బేసిన్‌లోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, పాలమూరు-రంగారెడ్డి నిర్మాణ అంచనాలు పెంచుకుంటూ పోయారని, ఈ ప్రాజెక్టులో రూ.27500 కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని నిప్పులు చెరిగారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌తో పాటు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రాజెక్టులను కూడా పూర్తిచేయలేదని ఉత్తమ్ మండిపడ్డారు.

ఆర్టీసీ ఆదాయానికి గండి!

కొన్నేళ్లుగా పేరుకుపోయిన లీజు బకాయిలు

- ఏటా రావాల్సింది 100కోట్లపైనే
- సగం కూడా వసూలు చేయని పరిస్థితి
- బీఆర్ఎస్ హయాంలో ఒత్తిళ్లే కారణం
- కాంగ్రెస్ వచ్చాక లీజుదారులకు నోటీసులు
- లీజులు రద్దు, స్థలాల స్వాధీనానికి యత్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యానికితోడు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండి పడింది. లీజు బకాయిల వసూళ్లు చేపట్టకుండా అధికారులను నియంత్రించడంతో ఆర్టీసీ ఖజానాకు రావాల్సిన కోట్లాది రూపాయల నిధులు నిలిచిపోయాయి. టికెట్ చార్జీల చెల్లింపుల్లో కేవలం రూ.10 వ్యత్యాసం వస్తేనే కండక్టర్లను సస్పెండ్ చేసే యాజమాన్యం.. లీజుదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేయకుండా ఏళ్ల తరబడి నుంచి చోద్యం చూడడంలో



అంతర్యమేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్లలోని స్టాళ్లను అద్దెకు ఇవ్వడం, స్థలాలను లీజుకు ఇవ్వడం ద్వారా ఆర్టీసీకి ఏటా 100 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. కానీ, గత బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్య ధోరణి... కారణంగా సగానికిపైగా ఆదాయం నిలిచిపోయినట్టు తెలిసింది.

కొన్ని ఉదాహరణలు..

గ్రేటర్ హైదరాబాద్ రీజియన్‌లో సిటీ బస్సుల్లో వాణిజ్య ప్రకటనల కోసం ఆర్టీసీతో గో రూరల్ ఇండియా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. 2015 సెప్టెంబరు నుంచి 2021 సెప్టెంబరు వరకు రూ.22కోట్లు చెల్లించాలి. కానీ, గడువులోగా బకాయిలను వసూలు చేయడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. హైదరాబాద్ రీజియన్‌కు రూ.10.75 కోట్లు, సికింద్రాబాద్ రీజియన్‌కు రూ.10.98 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. గడువులోగా చెల్లించని పక్షంలో ఒప్పందాన్ని రద్దు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోకుండా అప్పటి అధికారపార్టీ నేతలు అడ్డుపడినట్టు తెలిసింది. ఇక, ఎంజీబీఎస్‌లో స్టాళ్ల కేటాయింపులో సైతం అవకతవకలు జరిగినట్టు ఫిర్యాదులున్నాయి. ఆర్టీసీ కళామండపం లీజు విషయంలోనూ ఇదే తంతు చోటు చేసుకుంది. ఏళ్ల తరబడి నిర్వహణ బాధ్యతలు పొందిన అధికార పార్టీ నేతలు సుమారు రూ.8కోట్లకుపైగా ఎగవేసినట్టు అధికారులు తెలిపారు. ఇక, నిజామాబాద్‌లో ఆర్టీసీ స్థలాన్ని లీజుకు తీసుకుని వాణిజ్య సముదాయాన్ని నిర్మించి, అద్దెకు ఇచ్చి ఆదాయం పొందుతున్న రాజకీయ నాయకుడిపై చర్యలు తీసుకోవడంలో ఆర్టీసీ విఫలమైందన్న ఆరోపణలున్నాయి. కరీంనగర్, నల్లగొండ, రాణిగంజ్, మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లోని స్థలాలు, భవనాల లీజుదారుల నుంచి భారీ మొత్తంలో బకాయిలు రావాల్సి ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా బీఆర్ఎస్ గద్దె దిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆర్టీసీ అధికారులు రంగంలోకి దిగారు. బకాయిల వసూళ్ల కోసం లీజుదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. లీజుదారులు స్పందించని పక్షంలో ఒప్పందాలను రద్దు చేసి, స్థలాలు, నిర్మాణాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

పారదర్శకంగా ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ నిర్వహణ

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 5: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈవీఎంల ఎఫ్ఎల్‌సి(ఫస్ట్ లెవల్ చెకింగ్)ని పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం మంజూర్‌నగర్‌లోని ఈవీఎం గోదాం వద్ద ఈసీఐఎల్ ఇంజనీర్ల సమక్షంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి కార్యక్రమంను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన 871 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్స్, 509 వివి ప్యాట్ యంత్రాల పనితీరును రాజకీయ పార్టీల సమక్షంలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈవీఎం యంత్రాల పనితీరుపై ఎటువంటి అనుమానాలకు తావులేకుండా ఎఫ్ఎల్‌సి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎఫ్ఎల్‌సి ముగిసిన తరువాత 1000 ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఈసిఐఎల్ ఇంజనీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

● ములుగు కలెక్టరేట్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను, ఈవీఎం యంత్రాల పనితీరును సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 5నుంచి 9వతేదీ వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 636బీయూలు, 484సీయూలు, 489వీవీప్యాట్‌లకు రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటిస్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో ఎఫ్ఎల్‌సీ నిర్వహణ జరుగుతుందని, ఈవీఎంలలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలిస్తారని తెలిపారు. ఈప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈవీఎం గోదాంలోనికి వెళ్లే ముందు ఎంట్రీ చేసుకుంటున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కాకతీయఖని, ఫిబ్రవరి 5: వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు దుస్తుల పంపిణీ చేశారు. భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో అధికారులు అజ్మీర తుకారాం, గుండు రాజు, క్రాంతికుమార్ పర్స శ్రీనివాస్, క్రీడాకారులు ప్రసాద్, తిరుమల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్ పరీక్ష ఫీజుకు గడువు 21

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 5: ఈ నెల 21 కి ఓపెన్ ఇంటర్ పరీక్ష ఫీజుకు ఆఖరి గడువు అని డీఈవో రామ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా పరీక్షా కేంద్రాలలో ఆయా విద్యార్థులు పరీక్ష ఫీజును సంబంధిత కోఆర్డినేటర్లకు అందజేయాలని కోరారు. అలాగే ఫిబ్రవరి 27వరకు రూ.25 అపరాధ రుసుంతో చెల్లించవచ్చని, మార్చి 4వరకు రూ.50తో చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. కాగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 21లోపు చెల్లించాలని డీఈవో కోరారు.

మార్కెట్లో స్పృహ కోల్పోయిన మహిళా రైతు

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 5: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం భూపాలపల్లి జిల్లా గణపురం మండలం, చెల్పూరుకు చెందిన 55ఏళ్ల చిర్ర రమణక్క 11 బస్తాల మిర్చిని అమ్మకానికి తీసుకువచ్చింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో కళ్లు తిరిగి స్పృహ కోల్పోయింది. వెంటనే ఉన్న రైతులు మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అంబులెన్స్ పిలిపించి చికిత్స కోసం ఎంజీఎం తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జి అయిన స్వగ్రామానికి వెళ్లినట్టు అధికారులు తెలిపారు. యార్డులో రోజువారి క్లీనింగ్ లేకపోవడంతో మిర్చి రేణువులు గాలిలో కలిసి ఘాటు, దగ్గు లేస్తుందని, అధికారులు క్లీనింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

గణపురం, ఫిబ్రవరి 5: గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిపై అవిశ్వాసం సోమవారం నెగ్గింది. మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు గాను గణపురం, చెల్పూరు పీఏసీఎస్ కార్యాలయాలు ఉన్నాయి. గణపురం పీఏసీఎస్ చైర్మన్‌గా పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి కొనసాగుతున్న సమయంలో గత నెల 12న చైర్మన్‌పై అవిశ్వాస ప్రతిపాదనను తీసుకువచ్చారు. ఈ క్రమంలో సోమవారం డీసీవో శైలజ ఆధ్వర్యంలో పీఏసీఎస్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన సమావేశం జరిగింది. మొత్తం 13మంది డైరెక్టర్లు కాగా ఒకరిది చైర్మన్ పదవి. మిగతా 12మందిలో ఒకరు గైర్హాజరు కాగా 11మంది డైరెక్టర్లు కాంగ్రెస్‌కే మొగ్గు చూపారు. దీంతో అవిశ్వాసం నెగ్గింది. ఇన్‌చార్జి చైర్మన్‌గా సిరిగినేని బాబురావు బాధ్యతలు చేపట్టారు. త్వరలో పీఏసీఎస్ ఎన్నికను చేపట్టనున్నట్లు సమాచారం.

గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ములుగులో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు దేశవ్యాప్తంగా ఏడాదిపాటు సుదీర్ఘ పోరాటం చేశారని, ఈ పోరాటంలో 750మంది రైతులు మరణించారని పేర్కొన్నారు. ఈక్రమంలో పార్లమెంట్ సమావేశాల్లో రైతుల హామీలను అమలుచేస్తామని పేర్కొన్న కేంద్ర పెద్దలు వాటిని మరిచారని అన్నారు. భారత్‌బంద్‌లో అన్నివర్గాల ప్రజలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాయకులు రత్నం రాజేందర్, రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాలీబాల్ క్రీడోత్సవాలు

మంగపేట, ఫిబ్రవరి 5: మండలంలోని చుంచుపల్లిలో దివంగత పూనం విష్ణువర్ధన్ జ్ఞాపకార్థం ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల వాలీబాల్ క్రీడోత్సవాలు గత రెండు రోజుల నుంచి జరుగుతున్నాయి. రెండోరోజైన సోమవారం రెండు జిల్లాల నుంచి 138 జట్లు పాల్గొనగా, ఈ క్రీడలను మాజీ సర్పంచ్‌లు కొమరం అబ్బయ్య, చందర్లపాటి శ్రీనివాసరావు, బి వెంకటేశ్వర్లులు పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యతను ప్రదర్శించారు. గెలుపోటములు ఛాలెంజ్‌గా తీసుకోవాలని కోరారు. ఈ పోటీలను క్రీడా పోటీలను పీఈటీలు కొమరం రవికుమార్, ఆలం నగేష్, కొర్నిబెల్లి గణేష్, కొమరం నీరజ్‌కుమార్, దబ్బగట్ల ప్రసాద్, కొమరం వినోద్‌లు క్రీడాకారులతో పోటీలను రసవత్తరంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ నాయకులు చౌలం సందీప్, పాయం సచిన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చిట్యాల, సోమవారం 5: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని వెంచరామి గ్రామంలో నూతనంగా నిర్మించిన జీపీ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు జూకల్లు గ్రామంలో యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య వజీ సర్పంచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

గణపురం : మండలంలోని బుద్దారం గ్రామ పంచాయితీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ పంచాయితీలో సుమారు రూ. 3కోట్లతో సీసీ రోడ్లు, డీఎమ్ఎఫ్‌టీ నిధులు రూ. 25లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ సభ్యుడు చోటే మియా, మాజీ సర్పంచ్ ఆగంరావు, మాజీ ఎంపీపీ రామేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు సంగయ్య భాస్కర్‌రావు, అశోక్‌రెడ్డి, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



బుద్దారంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కేటీపీపీ టీఎస్‌పీఈయూ నాయకుల సన్మానం

భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు కేటీపీపీ టీఎస్ పీఈయూ 1535నాయకులు సన్మానించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఎమ్.ఏ వజీర్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. యూనియన్ నాయకులు నాంపల్లి వేణుగోపాల్, శ్రీనివాస్, నర్సయ్య, కుమారస్వామి, తిరుపతి, శివ కుమార్ ఉన్నారు.

ప్రత్యేక అధికారులు గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ప్రత్యేక అధికారులు గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాకేంద్రంలో సోమవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించేవరకు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని, ఈనెల 7నుంచి 15వతేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రాబోయే వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ప్రత్యేక అధికారులకు సహకరిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, జడ్పీ సీఈవో ప్రసూనరాణి, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

వనదేవతలను దర్శించుకున్న సీపీ

మేడారం, ఫిబ్రవరి 5 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వన దేవతలు సమ్మక్క సారలమ్మలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. మేడారం జాతర భక్తుల రద్దీని పరిశీలించడానికి వచ్చిన ఆయన వనదేవతలకు ప్రత్యేక పూజలు జరిపించారు.



సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలి

కాటారం, ఫిబ్రవరి 5:తెలంగాణకు హరితహారంలో భాగంగా చేపట్టిన నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శంకర్ అన్నారు. మండలంలోని మద్దులపల్లి, కొత్తపల్లి, వేతదితర జీపీల పరిధిలో ఏర్పాటు చేస్తున్న నర్సరీలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ టీఏలు, ఎఫ్ఏలు, జీపీ కార్యదర్శులు, నర్సరీ నిర్వహకులకు పలు సూచనలు చేశారు. మొక్కలు మొలకెత్తకుంటే బ్యాగుల్లో మళ్లీ విత్తనాలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఏ మనోజ్, కార్యదర్శులు రాజశేఖర్, జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

ఎదురుపిల్ల పండుగ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ములుగులోని గట్టమ్మతల్లి దేవాలయం వద్ద నాయకపోడ్‌లు, పూజారులు నిర్వహించనున్న ఎదురుపిల్ల పండుగ వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర రోడ్డురవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కలు అధికారులతో కలిసి ఆవిష్కరించారు.గట్టమ్మతల్లిని దర్శించుకుని సోమవారం మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ 14న జరిగే ఎదురుపిల్ల పండుగకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీశ్, అధికారులతోపాటు పూజారులు కొత్త సదయ్య, లక్ష్మయ్య సురేందర్, చిర్ర రాజేందర్, రాజేష్ పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడాలి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 5 : దళితుల అభ్యున్నతికి నూతన ప్రభుత్వం పాటుపడాలని, ఎంపికైన లబ్ధిదారుల ఖాతాలలో నిధులు వెంటనే జమచేయాలని దళిత బంధ సాధన కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు కొగిన మహేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రెండవ విడత దళిత బంధు పథకం ద్వారా ములుగు జిల్లాలో ఎన్నికైన 1100 మంది లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని కోరుతూ దళిత బంధు లబ్ధిదారులతో ఈ నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు. కాగా, ఈ నెల 8 నుంచి జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం మీద స్పష్టమైన ప్రకటన చేసి పెండింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా 12 లక్షల నిధులను వెంటనే పేద ప్రజల దళితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని తెలిపారు. దీక్షకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలకు, ప్రజాసంఘాల నాయకులకు దళిత సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడికొండ రమేష్, జిల్లా గౌరవ సలహాదారులు చిట్టిమల్ల సమ్మయ్య, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు దర్శనాల సంజీవ, జిల్లా గౌరవ సలహాదారులు చుక్క గట్టయ్య, ఏటూరునాగారం మండల కమిటీ నాయకులు మాదరి రాంబాబు, జిల్లా నాయకులు కుమ్మరి చంద్రబాబు, కాళ్ళ రామకృష్ణ, వావాలాల రాంబాబు, దీపాక శ్రీరామ్, కవిరి చిన్నకృష్ణ, కొండగొర్ల తిరుపతి, బోడ సారయ్య పాల్గొన్నారు.



బస్టాండ్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరాహార దీక్ష చేపడుతున్న దళిత సంఘాల జిల్లా నాయకులు, లబ్ధిదారులు

జిల్లాలో బీజేపీని పటిష్ఠపరచాలి

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: రాబోయేరోజుల్లో ములుగు జిల్లాలో భారతీయ జనతాపార్టీని బూత్‌స్థాయిలో పటిష్ఠపరిచేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాకేంద్రంలో పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాంతో కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చలో(పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. వెనుకబడిన ములుగు జిల్లా గిరిజన ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం గిరిజన వనదేవతలైన మేడారం సమ్మక్క-సారలమ్మల పేరుమీద గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసి గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, యాప సీతయ్య, భూక్య రాజునాయక్, జిల్లా నాయకులు నగరపు రమేష్, గాజుల కృష్ణ, గుగులోత్ స్వరూప, భూక్య జవహర్‌లాల్, అడప భిక్షపతి, రవింద్రచారి, గాదం కుమార్, రవీందర్, ఓంప్రా, మహేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారావు

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ప్రజావాణిలో ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి సంబంధితశాఖల అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరగగా ఆయన పాల్గొని ప్రజల నుంచి 24దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను అధికారులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాములు, ఏఎంవో బద్దం సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3న పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ములుగు జిల్లాలో మార్చి 3వతేదీన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్ సిబ్బందికి సూచించారు. సోమవారం ములుగులోని జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 15 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 89ఉప కేంద్రాలు ఉండగా 200మంది పారామెడికల్ సిబ్బంది, 478మంది ఆశా కార్యకర్తలు, 640 మంది అంగన్‌వాడీ టీచర్లు 21,872మంది ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 13మొబైల్‌టీమ్స్, 15 ట్రాన్సిట్‌టీమ్స్‌తో 36రూట్లు ఏర్పాటు చేశామని, 31హైరిస్క్ ప్రాంతాలను గుర్తించామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని విద్యాశాఖ, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులకు సమ్మె నోటీస్ ఇచ్చిన అంగన్‌వాడీలు

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ఈనెల 16వతేదీన జరిగే దేశవ్యాప్త భారత్‌బంద్‌లో పాల్గొంటామని పేర్కొంటూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ పి.శ్రీజ, డీడబ్ల్యూవో ప్రేమలతలకు వేర్వేరుగా సమ్మె నోటీసు అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకంలో అంగన్‌వాడీలు, ఆశాలను చేర్చుతామని బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ కేంద్ర ఆర్థికమంత్రి చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలకు సుప్రీంకోర్టు ఆదేశానుసారం పెన్షన్, గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మక్క, సరోజన, పద్మ, మోక్షారాణి, ప్రేమకుమారి, సదాలు, నిర్మల, భాగ్యలక్ష్మీ, దేవమ్మ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

కన్నాయిగూడెం ,ఫిబ్రవరి 5 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. షెడ్యూలు ప్రకారం ఉదయం 11 గంటలకు జరగాల్సిన సమావేశానికి మధ్యాహ్నం 12 గంటలు దాటినా అన్నిశాఖల అధికారులు రాలేదు. ముందుగా వచ్చిన ఎంపీపీ , జనగాం సమ్మక్క, వైస్ ఎంపీపీ బెల్లె భాస్కర్ , ఏటూరు ఎంపీటీసీ చిట్యాల శైలజ కొంత మంది అధికారులు ఎంపీడీఓ ఫణిచంద్ర వచ్చే వరకు వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎంపీడీఓ మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు మీటింగు హాలుకు వచ్చారు. దీంతో ఎంపీడీఓకు ఎంపీటీసీ సభ్యులకు కొంత సేపు చర్చలు జరిగాయాయి. అనంతరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు , ములుగులో కలెక్టర్ తో మీటింగ్ ఉండటం తో , కార్యదర్శులకు మేడారం జాతరలో డ్యూటీలు పడటంతో పాటుగా అన్ని శాఖల అధికారులు హాజరు కాని కారణంగా సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ఫణి చంద్ర ప్రకటించారు.

జోనల్‌స్థాయి అబాకస్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ఇటీవల జరిగిన జోనల్‌స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో ములుగులోని సన్‌రైజర్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో బహుమతి గెలుచుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు తెలిపారు. ఈమేరకు సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పి.అభిరామ్ డి.శశికుమార్, కె.పవన్‌చంద్‌లను అభినందించి మాట్లాడారు. గణితంలో వేదిక్ మ్యాథ్స్, అబాకస్ వల్ల తక్కువ సమయంలో ఎక్కువ గణన చేసేవిధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షురాలిగా మౌనిక

టేకుమట్ల, ఫిబ్రవరి 5:పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షురాలుగా రామక్రిష్టాపూర్(వి) గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో పంచాయితీ కార్యదర్శుల నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎంబాడి స్వామి, మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా సువర్ణ, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ సంయుక్త కార్యదర్శులుగా తేజస్విని, అనిల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు వేణు, సాంబశివుడు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 5: బాలికలను సంరక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఎంపీపీ యాద సుజాత అన్నారు. మండలంలోని ఇస్సీపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం జరగగా ఆమె పాల్గొని బాలికల హక్కులు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల ఆత్మరక్షణ, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్‌శక్తి ఇన్‌చార్జి కోఆర్డినేటర్ అనూష, జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు రజిత, గ్రామ స్పెషలాఫీసర్ వీరస్వామి, సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం నిర్విరామ కృషి

(3వపేజీ తరువాయి)

నియోజకవర్గాన్ని చదువులకు నిలయంగా తీర్చిదిద్దితే గత ప్రభుత్వ హయాంలో కొంత మంది గూండాల రాజ్యంగా మార్చేందుకు యత్నించారని విమర్శించారు.

త్వరలోనే రేషన్ కార్డుల మంజూరు

త్వరలోనే అర్హులైన వారందరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీని చేపట్టకపోవడంతో చాలా మంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. వీరందరికీ త్వరలోనే ప్రక్రి య ప్రారంభించి కార్డులను జారీ చేస్తామని వివరించారు.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం రూ.1.20కోట్లతో నిర్మించిన మండల పరిషత్ భవనం తో పాటు రూ. 20 లక్షలతో నిర్మించిన దసలిపట్టు చేనేత గదుల షెడ్డును ప్రారంభించారు. రూ. 16 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ భవనాలు, రూ. 23 లక్షలతో నిర్మించే కేజీబీవీ కాంపౌండ్‌వాల్, రూ. 24 లక్షలతో సీడీపీవో మీటింగ్ హాల్‌తోపాటు పలు సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంఖుస్థాపన చేశారు.

మంత్రికి ఆత్మీయ సన్మానం

2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొదటిసారి మహదేవపూర్‌కు వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు మండల కేంద్రంలోని ప్రజలు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు సంస్థల ప్రతినిధులు ఆత్మీయ ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ రాణిబాయి, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, పలు వురు ఎంపీటీసీలు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పాలిటెక్నిక్ హాస్టల్, పీహెచ్‌సీలో పలు భవనాల ప్రారంభోత్సవం

కాటారం : బాగా చదువుకునే విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేసి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60కి పైగా ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం రూ. నిధులను మంజూరు చేసిందని, కాటా రం ఐటీఐ కళాశాల అభివృద్ధికి రూ.4కోట్లు మంజూరు చేశామన్నారు. యశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపల్లి వద్ద రూ. 3కోట్ల నిధులతో చేపట్టిన పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహభవనాన్ని మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం ప్రారంభించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థ రూ. 20లక్షల సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన వైద్యాధికారి క్వార్టర్, వైద్యశాఖ ద్వారా రూ.20లక్షల నిధులతో చేపట్టిన బర్త్ వెయిటింగ్ రూంలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఆర్డీవో డాక్టర్ నారాయణ, డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గోవర్దన్, కాటారం, మల్హర్ ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, మల్‌హల్‌రావు, ఎంపీటీసీలు తోట జనార్దన్, జాడి మహేశ్వరి, రూపాదేవి, రవీందర్‌రావు, ఎంఎస్‌వో సంజీవరావు, ఎంపీడీవో శంకర్‌నా యక్, తహసీల్దార్ నాగరాజు, ఐబీ ఈఈ యాదగిరి, పలు శాఖల డీఈలు, ఉన్నారు.

పలిమెలలో బస చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

పలిమెల(మహదేవపూర్ రూరల్) : మారుమూల అటవీ ప్రాంతమైన పలిమెల మండల కేంద్రంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోమవారం రాత్రి బసచేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పలిమెల మండలంలో మంత్రి బస చేయడంతో పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. పలిమెల యువజన నాయకుడు దండెర రాజేందర్ ఇంట్లో రాత్రి బస చేసిన ఆయన నేటి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మారుమూల ప్రాంతంలోని ప్రజల సమస్యలపై సమీక్షించనున్నారు.



WANTED

★ హన్మకొండ, హంటర్ రోడ్‌లో గల ఇంటియందు రెండున్నర సంవత్సరాల బాబుని చూసుకోవడానికి 20-30 సం॥ వయస్సు గల స్త్రీ కావలెను. Quali : 10th ఆపైన. సెల్ : 8790568472, 9949458605

AJW-177879

FUNCTION HALL FOR SALE

★ కాజీపేట, విష్ణుపురిలో గల 490 చ॥గ॥లలోట నిర్మించబడిన మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మిని ఫంక్షన్ హాల్ అవసర నిమిత్తం అతి తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర॥ 8106016221

AJW-177881

WANTED TEACHERS

★ Wanted Teachers to Teach Nursery to X Class, All Subjects, Office Staff, Aayas, Driver & Attenders. Cont : Thushara High School, Circuit House Raod, HNK. Cell : 9393072377

AJW-177876

PLOT FOR SALE

★ చింతగట్టులో న్యూ కూడా ప్లాట్స్ అమ్మబడును, తక్షణమే ఇల్లు కట్టుకునే స్థలం 100% CC రోడ్లు, వాటర్, కరెంట్, డ్రైనేజి నిర్మాణం జరిగింది. సంప్ర॥ టి. రవి - 9533398666

AJW-177943

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు॥) మరియు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం : 12,000/- - 16,000/- సంప్ర॥ 9000463426

AJW-177949

PLOTS FOR SALE

★ ఫెస్టివల్ ఆఫర్ - ధర్మసాగర్ రింగ్ రోడ్డు సమీపంలో KUDA ప్లాట్లు (1st 10 ప్లాట్ లకు 10 Grs. Gold Free), జనగాం, రాఘవపూర్‌లో DTCP ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర॥ 9573735007

AJW-13089

WANTED HOSPITAL STAFF

★ GNM నర్సులు, LAB Technicians అనుభవం గల వారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర॥ గార్డియన్ హాస్పిటల్, ములుగు "X" రోడ్, వరంగల్. 12 to 12 pm.

AJW-0343

BUSINESS OFFER

★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph : 9493786468 / 6301041696.

AJH-13362

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి